# బారసాల

జోస్యభట్ల సింహాచలం

అప్పుడే ఆఫీసునుండివచ్చి, వాలు కుర్చీలో మేను వాల్చి తను అందించిన కాఫీ రెండు గుక్కలు త్రాగి సేదదీర్చుకున్నాక భర్తను అడిగింది రాజ్యం "అల్లుడికి ఉత్తరం వ్రాయరూ?" అని. మిగిలిన కాఫీ ఒక్కగుక్కలో త్రాగి గ్లాసు భార్య చేతికిచ్చి భారంగా నిట్టూర్చాడు సుబ్బారావు.

"ఆటంకాలవల్ల పదకొండోరోజున చెయ్యటానికి వీలులేకపోయింది. ఇరవై ఒకటో నాడయినా చెయ్యకపోతే బావుండదు. శాంతికూడా వుందాయె. అబ్బాయిని చూడాలని అల్లుడు ఎంత యిదవుతున్నాడో" ఏకరువు పెట్టింది రాజ్యం. కాసేపు ఆలోచించి భార్య సంతృప్తికోసం "సరే" అని మళ్ళా ఆలోచనలో పడ్డాడు సుబ్బారావు. కూతుర్ని, అల్లుడ్ని బారసాల పీటలమీద కూర్చోబెట్టి చూడాలని తనూ ముచ్చటపడుతున్నాడు. కాని బారసాలకు కనీసం వందరూపాయలన్నా వుండాలి. తను ఎక్కడనుండి తేగలడు? నెల్లాళ్లు బండచాకిరిచేస్తే జీతం పేరుతో యిచ్చిన వందరూపాయలు రెండురోజుల్లో హారతి కర్పూరంలా హరించుకుపోయాయి. ఎట్లాంటే అప్పులు అట్లా వున్నాయి. మళ్ళా అప్పుపుట్టటం కష్టమే. అయినా బారసాల చెయ్యక విధిలేదు. పెద్దమ్మాయి తొలిచూలు. అందులోనూ మగపిల్లాడు. ఆమాత్రం ముద్దు ముచ్చటలు తీర్చకపోతే అమ్మాయి ఏమనుకుంటుంది? అల్లుడు మంచివాడే. అతడికి ఏ పట్టింపులూ లేవు. తన స్థితిగతులు అతడికి తెలుసు. కానీ అయినా కట్నం పుచ్చుకోకుండా కేవలం అమ్మాయిని చూసి చేసుకున్నాడు. కూటికి గతిలేని సంబంధం అని వియ్యాలవారు ఆడిపోసుకుంటున్నా, అల్లుడు తనలోని సావకాశంవల్ల, వాళ్ళ కూతలకి తను ఎప్పుడూ ఖాతరు చేసేవాడుకాదు. బారసాల యిప్పుడు చెయ్యకపోతే వియ్యాలవారు డప్పువేసి చాటుతారని తనకు తెలుసు. అందుకనే ఏదోవిధంగా కార్యం అయిందనిపించాలి. వారంరోజులు సెలవు పెట్టి బారసాలకు రమ్మని అల్లుడికి ఉత్తరం వ్రాశాడు.

ఆనాడు ఆదివారం. బుధవారమే బారసాల. డబ్బు జతపడితే తక్కిన ప్రయత్నాలు చేసుకోవచ్చును. ఎవరినయినా అప్పు అడగాలి. స్నానం, సంధ్య అయినాక కాఫీ త్రాగి బయలుదేరి నేరుగా రామం



త్యాగరాజు "రాగసుధారస పానము"

—చిత్రకారుడు: డి. పి. రాయుడు, మద్రాసు

యింటికి వెళ్ళాడు. వీధివసారాలో కూర్చుని దినపత్రిక తిరగవేస్తున్నాడు రామం కాసేపు పిచ్చాపాటీ అయినాక అసలు విషయం బయటపెట్టాడు సుబ్బారావు "అరె! నిన్ననే మా ఆవిడపేర మూడువందలు జమకట్టేశాను ఎప్పుడూ అడగనివాడివి నీకు సహాయం చెయ్యలేకపోయినందుకు సిగ్గుపడుతున్నాను" అన్నాడు రూపాయికి బే వడ్డీయనే రూపాయలవర్షం కురిపించగల రామం స్తోమతు సుబ్బారావుకి తెలుసు అయినా ఒకే ఆఫీసులో పనిచేస్తున్న స్నేహితుడయిన రామం ఆ మాత్రం సహాయం చేస్తాడని కొండంత ఆశవుండేది తనకి

"మరి వెళ్ళివస్తా" నంటూ లేచాడు సుబ్బారావు

సుదర్శనాన్ని అడిగితే లేవనడు ఉద్యోగ ప్రయత్నంలో సుదర్శనానికి తను సహాయపడ్డాడు. అసలు తనవల్లే ఉద్యోగం అయిందని అప్పుడప్పుడూ తనకి కృతజ్ఞత తెలుపుతూ వుంటాడు భార్యపేరుమీద కిరాణా వ్యాపారంకూడా చేస్తున్నాడు వాడి పని యిప్పుడు మూడుపువ్వులు, ఆరుకాయలుగా వుంది. కాఫీపొడితూచి, పొట్లాలుకట్టి, అమ్మకానికి సిద్ధంచేస్తున్నాడు సుదర్శనం అడిగి మళ్ళీ లేదనిపించుకోవాలేమో అని సంశయిస్తున్నాడు సుబ్బారావు దలకు వచ్చి ముంతిదాచట మొందుకని అడిగేశాడు.

"సుదర్శనం! ఓ వందరూపాయిలు అప్పుగాయిస్తే ఏగో బాపనుచూసి సాధ్యమైనంత త్వరలో తీర్చేస్తాను. బుధవారం మా మనవడి బారసాల చేద్దామనుకుంటున్నాను"

"సారీ సుబ్బారావుగారూ! మీకు యీ మాత్రం సహాయం చెయ్యలేనందుకు సిగ్గుపడుతున్నాను. నిన్ననే మాఆవిడకు నాలుగువందలిచ్చి నెక్లెస్ కొన్నాను మీరేమీ అనుకోకండి" సుదర్శనం క్షమాపణ చెప్పుకున్నాడు.

నిజమేమరి తనకి వందరూపాయిలు అవసరమని విజేం కలగన్నాడా! ఉంటే సర్దుబాటు చెయ్యవలసిన మనిషే తనకి అప్పు తీర్చే తాహతు లేదని మరెవరయినా అనుమానిస్తారేమోగాని, సుదర్శనం విషయంలో మాత్రం తను అట్లా ఊహించుకోలేదు. ఇంతకీ తన దురదృష్టం. పోతే, కృష్ణమూర్తిని కూడా అడిగి, లేదనిపించుకున్నాక, భార్యమెడలోని మిగిలిన రెండుపేటల గొలుసు మార్వాడీపరం చెయ్యవచ్చునన్న నిశ్చయానికి వచ్చేడు సుబ్బారావు.

అప్పటికి పదకొండయింది. వేసవి ఎండకు నెత్తి మాడుతోంది. పాదరక్షలులేని సుబ్బారావు కాళ్లు పొక్కు లెక్కుతున్నాయి చెమటలు కక్కుతూ కృష్ణమూర్తి యింటికి వచ్చేడు. ఇక్కడా చుక్క ఎదురే. కృష్ణమూర్తిగారి పెద్దబ్బాయి వేణు "నాన్నగారు యింట్లో లేర"ని మర్యాదగానే చెప్పేడు. తన స్థితిచూసి జాలివేసిందేమో, కాసేపు కూర్చోమని, "మంచినీళ్ళు కావాలా బాబయ్యగారూ!" అని అడిగేడు. తనకీ కాసేపు కూర్చుంటేనేగాని ఇంటికి వెళ్లటం కష్టమనిపించింది. వేణు యిచ్చిన చల్లటినీళ్లు ఒక్క గుక్కలోనే త్రాగి "హమ్మయ్య" అంటూ నిట్టూర్చాడు సుబ్బారావు "మరి వెళ్ళివస్తా" నంటూ లేచాడు "ఏదో పని మీద వచ్చారల్లెవుంది" అడిగేడు వేణు "అవును కృష్ణమూర్తితో అర్జంటు పనివుంది. బుధవారం మా మనవడి బారసాల. అందుచేత కృష్ణమూర్తిని-సరతే వాడితోనే మాట్లాడుతాను" తన పరిస్థితి యీ అబ్బాయితో చెప్పి లాభంలేదనేమో మధ్యసంలో ఆగిపోయాడు వేణు మరేమీ ప్రశ్నించలేదు

సుబ్బారావు ఇంటికి బయలుదేరేడు వీధి గడప దిగుతూండగా తళతళ మెరుస్తూ పర్సు ఒకటి అగుపించింది తనకళ్ళను తనే నమ్మలేకపోయాడు కృష్ణమూర్తిగారి గేటుకు చేరువలోనే ఉంది వీధి నిర్మానుష్యంగా ఉంది సుబ్బారావుని సాగనంపి వేణు ఇంట్లోకిపోయాడు. చుట్టూచూశాడు సుబ్బారావు ఎవరూ లేరు పాపం! ఎవరిదో ఆ పర్సు! తియ్యటానికి ధైర్యం చాలేదు తీసుకున్నప్పుడు ఎవరయినా చూస్తే! చూస్తే ఏం? తనకి పర్సు కాజెయ్యాలనిలేదే వారిది అని ఎవరయినా అడిగితే ఇచ్చేస్తాను. తియ్యకుండా తనదారిన తనుపోతే ఆ పర్సు మరెవరి చేతుల్లోనో పడుతుంది కృష్ణమూర్తి ఇంటవద్దే పడివుంది వాడిదేనేమో! వచ్చేటప్పుడు తను చూడలేదే! ఎవరిదయినాసరే! వాళ్ళబ్బాయిని అడిగితే తనది కాకపోయినా తనదే అంటాడేమో? కుర్రకారుని నమ్మలేం డబ్బువిలువ వాళ్ళకు తెలియదు ఆ డబ్బు సినీమాలకు, సిగరెట్లకు తగలేసి జల్సాచేస్తారు కష్టసుఖాలు తంటబట్టిన తనయితే ఆ డబ్బుని సద్వినియోగం చేస్తాడు డబ్బుకి తనుపడే అవస్థలుచూసి భగవంతుడే కనికరించి, ఆ పర్సుని తనకోసమే అక్కడ సృష్టించాడేమో! ఇంతకీ ఆ పర్సులోవున్న దేమిటో? ఏ కుమాస్తాగాడి పర్సో అయితే చెత్తకాగితాలు మినహా మరేమీ వుండవు వెశ్యడినో, వేళ్ళవో. వైద్యుడిదో అయితే ప్రజలకళ్ళల్లో కారం జల్లి సంపాదించిన డబ్బు ఇనప్పెట్లో చోటులేక, పొంగి పొరలి కట్టలు తెంచుకుని పర్సులోకి ప్రవహిస్తుంది తను మీనమేషాలు లెక్కపెడ్తూ కూర్చుంటే చేతికి దొరికిన ఎరను ఏ గద్దో తన్నుకుపోతుంది. తనంతతానవస్తున్న సిరిని కాలదన్నుకోవడం తెలివితక్కువ మరో సారి చుట్టూ చూశాడు. ఎవరూ లేరు.

పాదంలో గుచ్చుకున్నది ఏదో తీస్తున్నట్లు నటించి, వణుకుతూన్న చేతులతో పర్సు తీసి పక్క జేబులో భద్రపరిచాడు. వెనుక నుండి ఏదో శబ్దం వినిపించింది సుబ్బారావు గతుక్కుమన్నాడు. గుండె ఆగిపోయిందేమో అనిపించింది. ధైర్యం తెచ్చుకుని వెనక్కి చూశాడు ఎవరో ఇల్లాలు పులిస్తరాకులు కాలువలోకి విసిరింది. కాస్తలో తప్పిందిగాని అవి తనమీద పడాల్సిందే ఆ ఇల్లాలు నాలుక కరచుకుని, మందహాసంతో వయ్యారంగా పోయి, దబీమని తలుపు వేసుకుంది. ఆమె తనని కనిపెట్టిందేమో అని తడబడుతూనే ముందుకు అడుగు వేశాడు సుబ్బారావు. వెనక్కి చూడకుండా దొంగతనం చేసిన వాడిలా భయపడుతూ, పొక్కు లెక్కిన కాళ్ళతో, చెమటతో తడిసి ముద్దయిన బట్టలతో. లేని ఓపిక తెచ్చుకుని త్వరగా అడుగులు వేస్తూ యింట్లో పడ్డాడు సుబ్బారావు.

కాళ్ళు కడుక్కుని భోజనానికి లెమ్మంటూన్న భార్యమాటలు వినిపించుకోకుండా, తన గదిలోకి పోయి, తలుపులు బిగించి, కుర్చీలో కూలబడ్డాడు జేబులోంచి పర్సు తీశాడు ఆత్రంగా లోనికి చెయ్యి పోనిచ్చాడు కాగితాలకట్ట చేతికి తగిలింది పైకి తీశాడు అన్నీ పదిరూపాయిలనోట్లు. దొంగనోట్లు కావుగదా? లెక్కపెట్టేడు. ఇరవై నోట్లు. రెండు వందల రూపాయలు. తనకి రెండు నెలల జీతం. సుబ్బారావు కళ్లు ఆనందంతో మెరిశాయి ఉదయాన్నే ప్రతి రోజూ ముక్కుమూసుకు చేస్తున్న దొంగ జపానికే తనని భక్తశేఖరుల జాబితాలో చేర్చి, భగవంతుడే తన కివిధంగా సహాయం చేశాడు రేపటినుండి తను యింకా ఎక్కువ నిష్ఠానియమంతో భగవంతుణ్ణి ధ్యానించాలి ఈ రెండు వందలతోను అతి వైభవంగా బారసాల చెయ్యవచ్చును. అల్లుడు పంచెలు కట్టలేడు సూటు కుట్టించాలి. అమ్మాయికి మంచి సిల్కుచీర కొనాలి. మనవడికి వస్తువులు, ఉంగరం చేయించాలి తరువాత ఏమయినా మిగిలితే సమారాధన చెయ్యాలి "కాళ్ళు కడుక్కోండి" అన్న భార్య కేక విని ఊహాప్రపంచంలోంచి వాస్తవప్రపంచంలో పడ్డాడు సుబ్బారావు

బారసాల వైభవంగానే జరిగింది నలభై మందికి పైగా సమారాధన చేశాడు సుబ్బారావు యింత గొప్పగా చేస్తాడని ఎవరూ అనుకోలేదు అబ్బాయికి పావలా కన్న ఎక్కువ చేతులో పెట్టని సుబ్బారావు పది రూపాయిలు తాంబూలంలో పెట్టి యిచ్చేసరికి బారసాల చేయించిన పేరి సోమయాజులు, కపాలానికి ఎక్కేటట్టు నశ్యం పీల్చి "సుబ్బారావు పంతులు చేతికి ఎముకే

(౬౦-వ పేజీ చూడండి)

## ముగ్గురు మగల కథ

రాయలు శాంతించి కథను చెప్పుమని రామలింగనికాజ్ఞాపించి తాను సింహాసనాసీనుడాయెను. రామకృష్ణుడు మరల కంఠమును సవరించుకొని "అనగనగనగనగా నొక యూరిలో నొక చక్కని చుక్క కలదు. ఆమెకు ముగ్గురు మగలు. వారిలో సముద్రుడామెకు మొదటి భర్త. ఆమె పేరు గంగ హాలాహలమును మ్రింగి యావేడిని బాపుకొనుటకై గంగను శివుడు తన నెత్తిపై ధరించుటచే గంగకు శివుడు రెండవ భర్త. ఈమె మూడవ భర్త శంతన మహారాజు. ఈ మహారాజున కష్టవసువులు గంగ గర్భమున జనియించిరి. వారిలో యేడుగురు పుట్టిన వెంటనే మరల గంగానదిలో గలిసిరి. ఎనిమిదవవాడు గాంగేయుడు. గంగమ్మ తల్లికి కడసారి బిడ్డ ఇతడు భీషణమైన బ్రహ్మచర్య వ్రతమును బూనుటచే నతనికి భీష్ముడని పేరు వచ్చినది. ఈతడీ వ్రతమును తన తండ్రియగు శంతనునకు సత్యవతిని పెండ్లిచేయుటకై బూనెను. శంతనునకు సత్యవతివల్ల చిత్రాంగద విచిత్రవీర్యులు బుట్టిరి. వారికి అంబికాంబాలికలను కాశీరాజు కుమార్తెలను దీసుకువచ్చి భీష్ముడు పెండ్లిచేసెను. చిత్రాంగద విచిత్రవీర్యులు సంతానవంతులు గాకుండగనే పరలోకగతులయిరి. సత్యవతికి పరాశరునివలన గలిగిన వ్యాసునివలన అంబికాంబాలికలకు ధృతరాష్ట్ర పాండురాజు లుదయించిరి. వీరి చరిత్రమే మహాభారతము. ఈ భారతగాథను [illegible] గంగమ్మతల్లి. ఈ గంగమ్మకే ముగ్గురు మగలు.

అని నేను కథా ప్రారంభమును జేసితిని" అని రామకృష్ణుడు ముగించెను. రాయలు రామకృష్ణుని సత్కరించి సభ చాలించెను ★

## కోడిపుంజు - చిక్కుడుగింజ

(50 వ పేజీ తరువాయి)

కుపోయి దువ్వెన్నలు చేసే వాడికిచ్చింది. వాడు దానికి ఒక దువ్వెన యిచ్చాడు. ఆ దువ్వెన పట్టుకొని రైతుకూతురు వద్దకు వెళ్ళింది. ఆమె దానికి కొంచెం దారం యిచ్చింది ఆ దారాన్ని తీసుకుపోయి నిమ్మచెట్టుకిస్తే, అది ఒక నిమ్మాకును యిచ్చింది. ఆ ఆకును నదికిస్తే, నది దానికి నీళ్లు యిచ్చింది. ఆ నీళ్ళు తీసుకొని సంతోషంతో కోడిపుంజుకు యిచ్చింది. కోడిపుంజు వెంటనే ఆ నీటిని త్రాగింది ఇంకేముంది-గొంతులో అడ్డంపడ్డ చిక్కుడుగింజ వెంటనే కడుపులోకి జారిపోయింది.

కోడిపుంజు సంతోషంతో గంతులేస్తూ "కొక్కొ రోకో" అని కూసింది. (అంగ్ల మాతృక) ★

## బారసాల

(27- పేజీ తరువాయి)

లేద"న్నాడు "వంటలు దివ్యంగావున్నాయి నలభీమపాకం" త్రేవ్ మని త్రేనుస్తూ, బిగిసిన పొందలను కొస్త వదులుచేస్తూ అభినందించారు సుబ్బారావు స్నేహితులు.

భోజనాలయేసరికి రెండు గంటలయింది అనుకున్నట్టు బారసాల సవ్యంగా జరిగిందనే సంతృప్తితో వాలుకుర్చీలో మేను వాల్చాడు సుబ్బారావు. గదిలో కూతురు, అల్లుడు ఏవో గుసగుస లాడుకుంటున్నారు. అబ్బాయి ఎవరి పోలికో? అని చర్చిస్తున్నారట. నీ పోలికే అంటాడు అల్లుడు. కాదు మీ పోలికే అంటుంది కూతురు. చివరికి యిద్దరి పోలికలూ అబ్బాయిలో ఉన్నాయని సమాధాన పర్చుకున్నారు.

"మీ నాన్న డబ్బుకి చాలా ఇబ్బంది పడివుంటారు" అన్నాడు అల్లుడు.

"చాలా అవస్థలు పడ్డారు. ఎక్కడో అప్పు చేసినట్టుంది" అంది కూతురు

"నిజమే మరి, జీతం తక్కువ, ఖర్చు ఎక్కువ"

"చేసిన అప్పు ఎట్లా తీరుస్తారో? రెండు వందలకు పైగానే అయివుంటుంది"

"తీర్చవలసిన అప్పు కాదేమో?"

"ఈ త్రిపుణ్యానికి ఈ కాలంలో డబ్బు ఎవరిస్తారండీ?"

"ఎవరో సహాయం చేసివుంటారు"

"మా నాన్న చెయ్యిచాచి కానీ అయినా ఎవర్నీ అడగరు."

"పారితోషికం పేరుతో పార్టీ లెవరో యిచ్చారేమో?"

"నా నాన్న లంచాలు పుచ్చుకునే బాపతయితే, ఈపాటికి బంగారపు గోడలు పెట్టించేవారే"

"గత్యేలో పనిచేస్తూ లంచాలు పుచ్చుకోరంటే ఎవరయినా నవ్విపోతారు."

"అక్కడికి తాలూకాఫీసులో పని చేస్తున్న వీరు మడిగట్టుకు కూర్చున్నట్టు"

"మేము లంచాలు పుచ్చుకోం అనాదిగా వస్తున్న ఆనవాయితే"

"డబ్బుకి చాలా ఇబ్బంది పడుతున్నారని నేను మీకు ఉత్తరం వ్రాశానే. మీరు కొంత సహాయం చేస్తే యింత అప్పు అయ్యేది కాదు"

అల్లుడు కాసేపు ఆలోచించి "సరళా, నీతో ఒక రహస్యం చెబుతాను. ఎవరితోనూ చెప్పబోక" అన్నాడు.

"ఏమిటండీ ఆ రహస్యం?"

"నీ ఉత్తరం చూసి, మీ నాన్నగారికి ఎట్లాగయినా కొంత ధనసహాయం చెయ్యాలనుకొన్నాను. మనియార్డరుచేస్తే పనేమిగా మీ నాన్న అంగీకరించరు. మనియార్డరు వాపసు చేస్తారని నాకు తెలుసు. ఏవిధంగా మీ నాన్నగారికి డబ్బు అందజెయ్యటమా అని కొంత తర్జన భర్జన చేశాక, చివరికి నా స్నేహితుడు వేణుకి - రెండువందలు మనియార్డరు చేశాను. ఆ సొమ్ము యేదో విధంగా, మీ నాన్నకు తెలియకుండా అందచెయ్యమని వ్రాశాను. వేణుకూడా బాగా ఆలోచించాడట. వేణు తండ్రి వద్ద అప్పుకోసం వాళ్ళ యింటికి వెళ్ళినప్పుడు మీ నాన్న చూడకుండా పర్సులో ఆ డబ్బు పెట్టి పర్సు ఇంటిముందు విసిరాడట. మామగారు ఆ పర్సు ఎంతో చాకచక్యంతో తీసి జేబులో పెట్టుకున్నారో వేణు కిటికీలోంచి కనిపెడుతూ నేవున్నాడట."

అల్లుడు చెప్పిన రహస్యాన్ని తలుపువద్ద చెవిపెట్టివిన్న సుబ్బారావు తెల్లబోయాడు. అలుడిసొమ్ముతో తను బారసాల చేయ్యవలసి వచ్చినందుకు విచారించాడు.

బొగ్గు పొయ్యిమీద కాఫీకి నీళ్లు పెట్టి [illegible] జారిచేశాడు సుబ్బారావు. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press. 6 & 7, Thambu Chetty Street Madras-1 Editor S Sambhu Prasad.